## చట్టం సాహితీ లోకం
95814 19999

### నవోదయం.

కులం పేరుతో రక్తం చిమ్మి..
మతం మత్తుతో మనుషుల
చీల్చి ..ఎన్నాళ్ళీ....
విద్వేషాల వేట..?
మానవత్వం మృగ్యమైన చోట.?
మనిషిని మనిషిగా చూడని
ఈ కుల మత వ్యవస్థ....
సమాజాన్ని పట్టిపీడిస్తుంది.
మానవ రక్తం ఎరుపేగా...
కన్నీరు ఉప్పేగా....
కష్టంలో కరిగేది మనిషేగా..
అగ్రవర్ణమే ఆకాశమై తన
పాదంచే భూలోకాన్ని
తొక్కిపెడుతున్న...
తరాతరాల యాదర్ధ సత్యం.
కుల మతాల నిచ్చెన
మెట్ల వ్యవస్థ....
ఈ సమాజం నుండి కుళ్ళి
కుషించి నశించి.. నామరూపం
లేకుండా అంతమవ్వాలి.




ఆ వేకువ రానుంది....
మను ధర్మం పోనుంది.

శ్రీ భార్గవ్ సైదులు, పెంచికల్ దిన్నె,
సూర్యాపేట, 9989023822.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### నేటి కోచింగ్ సెంటర్లు

మాకెలాగు చదువులేదని
పైసా పైసకూడబెట్టి పుట్టిన పిల్లల భవిష్యత్ బాగుంటుందని
మధ్యతరగతి , పూటగడవని వారు కూడా
నేడు అసత్యపు ప్రకటనలతో
మా బాల్యంలో సినిమా గురించి బండి వాడు మైకులో చెప్పినట్లు
ఆరో క్లాస్ నుంచే ఐ ఐ టి కోచింగ్
ఆ తరువాత అమెరికాకే పయనం
మీ పిల్లల భవిష్యత్ మా కోచింగ్ సెంటర్ ద్వారా ఉజ్వలమని
నేటి ప్రసార మాధ్యమాల ద్వారా చెప్పినది
అబద్ధమని తెలిసికూడా
పొరుగింటి వారి పిల్లలతో పోల్చుకుంటు
తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్లలో పిల్లలను పెట్టి
ఆడుకునే స్థలంలేక
చెప్పినది తలకెక్కక చిన్నారులు మానసిక రోగులుగా మారిన సంఘటనలు
విద్యావేత్త గా అనుభవ పూర్వకంగా చెబుతున్న
ఆటలు, పోటీలు, వక్తృత్వాలు ధారణ శక్తిని
శరీర ధారుఢ్యాన్నిపెంచును
ఆలోచించే శక్తిని కలుగచేయును
అవి లేక భయంతో క్షణికావేశంలో పది ఏండ్లకే ఆత్మహత్యలు




కన్నవారి కడుపుకోతలు
ఒక్కసారి ఆలోచించండి
జీవించటానికి చదువొక్కటే కాదు
బాల్యపు మాధుర్యాలుండాలి
చక్కటి సుమతీ వేమన శతకాలు నేర్చుకోవాలి
అప్పుడే అసలయిన భవిష్యత్ ఏర్పడుతుంది
ర్యాంక్ లు ముఖ్యంకాదు
సమాజంలో ఎలా బ్రతకాలన్నదే చెప్పే
విద్యాలయం దేవాలయమే...!!
......................

ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
హైదరాబాద్.
..........................

## చట్టం సాహితీ లోకం
95814 19999

### మేడే పుట్టుక గాథ

చెమట చుక్కలే ముత్యములై
శ్రమ గీతమే శక్తిగా మారి
పేదల చేతుల పోరాటంలో
పుట్టిన రోజు ఈ మేడే గాథ !!

ఇది పండుగ కాదు
ఇది పోరాటం పుట్టిన రోజు
ఇది పాట కాదు
ఇది శ్రామికుడి రక్తంతో రాసిన చరిత్ర!!

చికాగో నగర వీధుల్లో నాడు
చెమట చిందిన కార్మిక జీవితం
పగలు రాత్రి అనే తేడా లేక
యంత్రాల్లా నలిగిన మానవ మనసు!!

ఎనిమిది గంటల పనికోసం
ఎనిమిది గంటల విశ్రాంతి కోసం
ఎనిమిది గంటల జీవితం కోసం
గర్జించిన గళాల గుండె చప్పుడు అది!!

పాలకుల తుపాకులు గర్జించాయి
రక్తం రోడ్లపై ప్రవహించింది
కాని ఆ రక్తం చిందించిన చోటే
హక్కుల దీపం వెలిగింది!!

ఆ త్యాగాల జ్వాల నుంచే



"మేడే " అనే మహా సందేశం పుట్టింది
ప్రపంచమంతా ఒకే మాటగా
శ్రామికుడి గౌరవం ప్రకటించింది!!

ఈ "మేడే" నాడు మాట ఒక్కటే
శ్రమకు గౌరవం! శ్రామికుడికి హక్కులు!
కార్మికుడే రాజు! కార్మికుడే దేశం!
జై "మేడే" ! జై కార్మికుడు!

రచన
బోడ నాగేశ్వరరావు
వికాస వేదిక సాహిత్య సంస్థ
ఉపాధ్యక్షుడు ఖమ్మం
చరవాణి 9949370553

## చట్టం సాహితీ లోకం
95814 19999

### విజయ తీరం

సాధించాలి అనే తపన
సమయ స్ఫూర్తి నటన
భయం లేని బాధ్యత
బరువైన వీడని గమ్యం!

ఆలోచనకు ఆజ్యం పోసి
అంచును భుజనా వేసి
మొదలెట్టు నీ ప్రయత్నం
సాధిస్తవు విజయ తీరం!

మన దృష్టిలోపం లేకుండ
నిక్కచ్చిగా నీవు సాగిపో
అవాంతరాలు ఎన్నున్నా
పటాపంచ లవును చూడు!

సంద్రంలో దూకేముందు
సాగర లోతును చూడకు
ప్రతికార్యం మొదలెట్టాక
పక్క చూపులు మానుకో!




లోపాలను పక్కకు నెట్టి
విజయం దృష్టిలో పెట్టి
ఆశతో సాగిపో మిత్రమా
చేరుకో తనివితీరా నీగమ్యం!

డా.ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా

## చట్టం సాహితీ లోకం
95814 19999

### నేడు మనీ బంధాలే ముఖ్యం

......................................
ఒకానొకప్పుడు రక్త సంబంధాలు ఉండేవి

నేడు రక్తసంబంధాలు పోయి
డబ్బు సంబంధాలు వచ్చాయి

నేడుడబ్బు కున్న ప్రధాన పాత్ర
రక్త సంబంధాలకు కూడా లేవు

డబ్బుంటే కులం లేదు
డబ్బుంటే మతమూ లేదు

నేడు డబ్బు సంబంధాలే గాని
మానవ సంబంధాలు లేవు

ఉన్నత చదువులు చదివిన వారికి కులాలు లేనే లేవు

డబ్బుంటే ఎంతటి వాడైనా
దాసోహం కాక తప్పదు

ఏ ఆఫీసులోనైనా
డబ్బు ఉంటే పని అవుతుంది

ఎన్ని తప్పులు నువ్వు చేసినా
ఎన్ని మర్డర్లు నీవు చేసినా

నీ వద్దనున్న డబ్బుతో
పెద్ద పెద్ద లాయర్లని కొంటావు

కోట్ల రూపాయలు పడవేసి
కేసులులే కుండా చేస్తావు

డబ్బున్న వాడు పిచ్చివాడైనా



వాడిని గొప్పవాడు అంటారు

వాడు నిజంగా పిచ్చివాడే
కానీ వాడి దగ్గర డబ్బు ఉంది

వాడిని గౌరవించడం లేదు
వాడి దగ్గర ఉన్న డబ్బును

చూసి వాడిని గౌరవిస్తున్నారు
డబ్బు బంధాల కొన్న విలువ

మంచికి లేదు మనిషికి లేదు
అందుకే డబ్బు సంపాదించు

డబ్బు నిన్ను సంఘంలో
ఉన్నతుడినిగా నిలుపుతుంది

నీతి న్యాయమని
నీవు ప్రాకులాడవద్దు
.......................................

రచన.....సొపాటి ప్రభాకర్
బ్రాహ్మణ కోదూరు గ్రామం
సాహితీ రత్న తెలుగు తేజం
నంది అవార్డుల గ్రహీత

## చట్టం సాహితీ లోకం
95814 19999

### పవిత్ర వివాహబంధం

వివాహ మనునది హిందూ ధర్మమున పవిత్రబంధము,
విప్ర మంత్రములతో పెనవేసుకొన్న వివాహ విధానము!

వేద మంత్రాల సాక్షిగా వధువు మెడలో కట్టిన మంగళసూత్రము,
వేదనలను మరపించి ముదము గూర్చు అద్భుత తంత్రము!

వివాహ బంధ మన్నది గాదే బహు కమనీయం,
విరుల అలంకరణతో కళ్యాణరంగము కడు రమణీయం!

సతీసావిత్రి మాంగల్యబలము సత్యవంతుని రక్షించెను,
సమవర్తి పాశము నుండి భర్త ప్రాణములను తప్పించెను!

కల్యాణము నందు స్త్రీ కంఠమున కట్టెడి మంగళసూత్రము,
కంటికి రెప్పలా కాచును కాదే పతిని నిరతము!



ఆధునిక కాలము నందు విలువను కోల్పోయిన మంగళసూత్రము,
అది కాదే గోడ కొక్కికి
తగిలించెడి సూత్రము!

జంట హృదయాల సంగమము కాదే పరిణయము,
జను లందరు గమనించవలసిన అపురూప సందేశము!

ఆడువారికి కాకూడదు తాళిబొట్టు కంటకము,
అందరు అర్థము చేసుకోవాలి హరుని అర్ధనారీశ్వర తత్వము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## చట్టం సాహితీ లోకం
95814 19999

### భూమిపై ఆధిపత్యం

చరిత్ర పుటల్ని నెత్తుటి సిరాతో రాసినదంతా భూమి కోసమే!

భూమి ఉన్నవాడి చేతిలోనే ప్రభుత్వ యంత్రాంగం.
భూమి ఉన్నవాడి కనుసన్నల్లోనే కర్మాగారాలు నడుస్తున్నాయి.
భూమి ఉన్నవాడే దొర, దాత, విధాత!
భూమి ఉన్నవాడే ప్రభుత్వాలను శాసిస్తున్నాడు.

భూమి లేనివాడు ఊరి చివర అస్పృశ్యుడయ్యాడు.
భూమి లేనివాడు నిరాదరణ అనే చీకటి గదిలో కుళ్లిపోతున్న పీనుగు!
భూమి లేనివాడు ఆత్మన్యూనతా భావం అనే ఊబిలో ఊపిరాడక గిలగిలా కొట్టుకుంటున్న బానిస.
పేదరికం, నిరుద్యోగం, నిరుత్సాహం, నిస్సహాయత అనే నాలుగు శవపేటికల మధ్య
గుండె కొట్టుకుంటున్నా సమాధైపోయిన బతికి ఉన్న శవం భూమి లేనివాడు.
దాస్యమనే ఇనుప సంకెళ్లలో ప్రతిక్షణం కాలిపోతున్నాడు.
చిత్రహింసల కుంపటిలో మాడుతున్నాడు.
ఈ సమాజంలో ఎప్పటికీ కట్టు బానిసగానే మిగిలిపోయాడు.

పొట్ట చేతపట్టుకుని జిల్లాలు దాటి, భాష తెలియని రాష్ట్రాలు చేరే వలస పక్షి భూమి లేనివాడు...
భారీ యంత్రాల కింద నలిగి, విషపు రసాయనాల్లో కరిగి,
ఇటుక బట్టీల్లో కట్టెల్లా కాలే బతుకులు.
తరతరాలుగా వెట్టిచాకిరి నుండి విముక్తి లేక దాసోహమైన కుటుంబాలు ఎన్నో...
గిట్టుబాటు కూలి లేక కష్టాల కడలిలో నరకం కళ్లారా చూసిన బతుకులు కోటానుకోట్లు.
పిడికెడు మెతుకు కోసం పదిమంది కాళ్లు పట్టుకునే దైన్యం.
ఒంటి మీద చినిగిన చొక్కా, కాళ్లకు చిరిగిన చెప్పు,
తల దాచుకోవడానికి ఇంటి పైకప్పు లేక
రోడ్డు పక్కన, మురుగు కాల్వ గట్టున, చిరిగిన తార్పాలిన్ పీలికల కింద
పందులతో, కుక్కలతో పోటీపడి బతికే మురికి కాపురాలు.
ఆ దృశ్యం చూస్తే బండరాయి గుండె అయినా కరిగి నీరౌతుంది.
రాతి కళ్లు అయినా కన్నీటి ధారలు కారుస్తాయి.

రిజర్వేషన్ అని వీధిన పడి మొరిగే మేధావులారా, ఒక్కసారి ఇది వినండి.

వేల ఏళ్లుగా జరిగిన భూమి దోపిడీకి, మీరు అనుభవిస్తున్న సుఖానికి
ఉన్న వ్యత్యాసం ఎంతో ఒక్కసారి ఆలోచించండి.

భూమిని దోచుకోవడానికి, దాచుకోవడానికి ఉన్నవాడు
చట్టాన్ని తన చుట్టం చేసుకుంటున్నాడు.
నిలువ నీడ లేని నిస్సహాయ కుటుంబాలు ఈ దేశంలో కోట్లల్లో.
పుట్టడానికి ఒక్క జానెడు స్థలం లేదు, చావడానికి ఆరడుగుల నేల లేదు.
శవాలు గాల్లో తేలుతున్నాయి, నీళ్లల్లో కొట్టుకుపోతున్నాయి.

భూమి లేనోళ్లు బజారున పడి కాళ్లకింద చెప్పులై నలిగిపోతున్నారు.
భూమి ఉన్నోళ్లు కాలితో తన్నుతూ పేదవాడి రక్తం తాగుతున్నారు.

రాజులైనా, మంత్రులైనా, కడుపున పుట్టిన అన్నదమ్ములైనా చంపుకోవడాలు, నడిరోడ్డు మీద పొడుచుకోవడాలు,
కిడ్నాప్‌లు, హత్యలు, కోర్టు గుమ్మాలు, జైలు గోడలు...
ఈ సమాజపు పునాదిలో పుట్టిన ప్రతి పగుళ్లకు, ప్రతి చీలికకు, ప్రతి కన్నీటి చుక్కకు
ఒకే ఒక కారణం, ఒకే ఒక పేరు: భూమి. భూమి. భూమి.

భూమి యొక్క ప్రాధాన్యత, గొప్పతనం, పవిత్రత గురించి
వేయి యుగాలు, కోటి కవులు కలిసి చెప్పినా తరగని మహా కావ్యం.
ఈ నెత్తుటి నిజాన్ని, ఈ కన్నీటి చరిత్రను చెప్పడానికి
ఈ భూమ్మీద ఉన్న అక్షరాలు చాలవు, సరిపోవు.

రచన: ఆనగల్లు మునిరత్నంబి
శాక్యముని ఫౌండేషన్, వ్యవస్థాపకులు
పూతలపట్టు, చిత్తూరు
9963288544



## చట్టం సాహితీ లోకం
95814 19999

### కేసరి తత్త్వం :

మీరు
కులాన్ని దాటి
కులాంతరాల్లోకి...
మతాన్ని దాటి
మానవత్వంలోకి...
తొంగి చూడండి..
ఈ
" ప్రపంచమెంత"
మనోహరమైనదో...!
మీకే
అర్థమౌతుంది.
జైహింద్
జై తెలంగాణ

డా: కందుల సుధాకర్
తెలంగాణ కేసరి
సోషల్ రిఫార్మర్
సేవ రత్న
స్వర్ణ నంది
అవార్డు గ్రహీత
మానవుల విలువల
సందేశకుడు



ఖమ్మం జిల్లా
9390708322.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### మనిషికో కథ

(Every Human is Beautiful.. When it was Told Nicely)

ప్రతి మనిషి కథా..అందమైనదే
రసరమ్యంగా చెప్పగలిగినప్పుడు.
ధనవంతుల కథైనా
కడు పేదలకైనా..రొద ఐనా..!

కూలి వాని స్వేదంలో
కరుణ రస కావ్యం దాగి ఉంటుంది.
ఐశ్వర్య వంతు ని సౌభాగ్యం లో
ఇంపైన సొగసు సౌందర్యం దాగుటుంది.

" కావ్యం రసాత్మకం "..అది కాటి
కాపరిదైనా.. కనక మకుట దారిదైనా..
కోటీశ్వరునిదైనా..
కూటికి లేని వానిదైనా..!



వర్ణించే విధానం.. ఎంతటి వారి
కథనైనా కరుణాత్మకం చేస్తుంది.
ధైర్య వంతుని సొద నైనా
దయనీయంగా మారుస్తుంది.
జీవం లేని కాయం
గాయం లేని గేయం
వ్యథ లేని పయనం
కథ లేని జీవితం.. ఉండదు. ఉండబోదు.

సుఖ సంతోషాలు
కష్ట నష్టాలు..
ఎగుడు దిగుళ్లు లేని ' మనిషి '
కథ అంటూ లేదు. ఉండదు. ఉండబోదు.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

